## ఎంబీఏలో ఏ స్పెషలైజేషన్?

*బీఎస్‌సీ (బీజెడ్‌సీ) మొదటి సంవత్సరం చదువుతున్నాను. నాకు ఎంబీఏ చదవాలనుంది. నాకు అవకాశం ఉంటుందా? ఉంటే దానిలో ఏ స్పెషలైజేషన్ తీసుకోవాలి?

- హాసిని హంసిక

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org



గ్రాడ్యుయేషన్ ఏ రంగంలో చేసినప్పటికీ ఎంబీఏ చేసే అవకాశముంది. సైన్స్ నేపథ్యం నుంచి వచ్చిన వారికి సంస్థల్లో మెరుగైన అవకాశాలున్నాయి. ఎంబీఏను మంచి కళాశాలలోకానీ, బీస్కూల్‌లోకానీ చేయడం చాలా ముఖ్యం. బీస్కూళ్లన్నింటిలో ప్రవేశానికి క్యాట్ తప్పనిసరి. డిగ్రీ మొదటి ఏడాదిలో ఉన్నారు కాబట్టి, ఇప్పటిన్నుంచి మీ న్యూమరికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్‌కు పదును పెట్టుకోవడం మంచిది.

ఎంబీఏలో ఇప్పుడు హెచ్ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్ లాంటి సంప్రదాయ బ్రాంచీలతోపాటు చాలా విలక్షణమైన స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. స్పెషలైజేషన్‌ను మీ అభిరుచి, ఆసక్తిని బట్టి ఎంచుకోవడం మేలు. మీకు ఇంకా చాలా సమయం అందుబాటులో ఉంది. కాబట్టి, ఇప్పుడే స్పెషలైజేషన్‌పై నిర్ణయం తీసుకోవడం అనవసరం.

---

## గేట్ క్వాలిఫై అయితే ఏ అవకాశాలు?

*బీటెక్ (ఈసీఈ) పూర్తిచేశాను. గేట్ రాశాను. కానీ కేవలం క్వాలిఫై అయ్యాను. దీనిద్వారా చేయగలిగిన కోర్సులు, ఉద్యోగాలేమైనా ఉన్నాయా? ఇంకా ఏదైనా డిప్లొమా చేస్తే మేలా? తెలియజేయగలరు.

- ప్రత్యూష, శ్రీకాకుళం



చాలామంది విద్యార్థులు గేట్‌ను ఐఐటీలో ఎంటెక్‌కు ప్రవేశపరీక్షగా, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలకు ఒక అర్హతగా మాత్రమే చూస్తున్నారు. గేట్‌లో క్వాలిఫై అయినవారికి కూడా ఎన్నో అవకాశాలున్నాయి. సింగపూర్ లాంటి దేశాల్లో ఎన్నో కళాశాలలకు గేట్ స్కోరును పరిగణనలోకి తీసుకుంటారు. చాలా ప్రైవేటు సంస్థల్లో ఇప్పుడు గేట్ స్కోరును పరిగణనలోకి తీసుకుని మంచి ఉద్యోగాలను అందిస్తున్నాయి. మీకు డిప్లొమా చేయడానికి ఆసక్తి ఉంటే ఎంబెడెడ్ సిస్టమ్స్, డిజిటల్ అండ్ అనలాగ్ డిజైన్, కంప్యూటర్ నెట్‌వర్కింగ్ అండ్ సిస్టమ్ సెక్యూరిటీ లాంటి విభాగాల్లో డిప్లొమా చేస్తే మంచిది.

- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

www.freegurukul.org